# LAW AND GOSPEL
# (ధర్మశాస్త్రము - సువార్త)

దేవుని వాక్యమును సరిగా వాడుకొనుట లూథరనులుగా మన బాధ్యత. "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గు పడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను, నిన్ను నీవే దేవునికి కనపరుచుకొనుటకై జాగ్రత్తపడుము." 2 తిమో 2:15. బైబిల్‌లోని రెండు గొప్ప ఉపదేశములను అనుసరించుటద్వారా దేవుని వాక్యమును సరిగా అనుసరించగలము ఎప్పుడు, ఎట్లు, ఎందుకు దేవుని చట్టము లేక సువార్తను వాడుకొనగలము.

## Definition & Differentiation (నిర్వచనము, భేదము):

ఐజాక్ వాట్స్ ఒకపాటలో ఈ రెండు ఉపదేశముల భేదమును స్పష్టము చేసెను.

ధర్మశాస్త్రము మనము దేవునికొరకు ఏ పనులు చేయవలెనో ఆజ్ఞాపించుచున్నది.

అయితే సువార్త ఆయన చిత్తము జరిగించుటకు మనకు ఎక్కడనుండి బలము వచ్చునో తెలుపుచున్నది.

ధర్మశాస్త్రము మన పాపమును చూపుచూ, మన హృదయము ఎంత సిగ్గుతోనున్నదో కనుగొనుచున్నది.

అయితే సువార్త క్షమాపణ, ప్రేమ మరియు కృపతో శుద్ధి చేయుటను కనుపరచును.

ఒక్కసారి తప్పిపోయినను, మనుష్యునికి ఎట్టి శాపములు వచ్చునో ధర్మశాస్త్రము తెలుపుచున్నది.

అయితే సువార్తలో అనేక సంవత్సరములనుండి చేసిన తప్పులను క్షమించుచున్న క్రీస్తు కనబడుచున్నాడు.

మానవుని మీద ధర్మశాస్త్రమునకు విరుద్ధముగా నున్న శాపమంతయు ఒకేసారి ఓడిపోయెను.

నా ఆత్మ దాని జీవమును, సౌఖ్యమును ధర్మశాస్త్రమునుండి గైకొనదు.

సువార్త యిచ్చునట్టి నమ్మకమునకు ఎదిగి, మనుష్యుడు వాగ్దానములను నమ్మి జీవించును.

ఈ పాట సువార్తలోనున్న రక్షకుడైన యేసును గూర్చి మంచి విషయములు జ్ఞాపకము చేయుచున్నది. మన కొరకు జీవించుచూ, చనిపోవుచు, మనమెన్నడును జీవించలేని పరిశుద్ధజీవితము జీవించుచూ, మన శిక్షను పొందుటకు త్యాగపూరితమైన మరణమును పొంది; మనము ఆయన యందలి విశ్వాసము ద్వారా నిత్యజీవము పొందునట్లు చేసెను.

మరొకవైపు ధర్మశాస్త్రము మనలను పాపులుగా శిక్షించుచూ, దేవుని చిత్తమును చూపుచున్నది. దానిని మనము మనజీవితములో పరిపూర్ణము చేయలేము. మన దేవుడు పరిశుద్ధుడు, నీతిపరుడైన దేవుడు. పాత నిబంధనలో చెప్పుచూ కొత్త నిబంధనలో గూడా మరల చెప్పుచున్నాడు. "మీ పరలోకపు తండ్రి పరిశుద్ధుడైనట్లు మీరును పరిశుద్ధులైయుండిడి. మత్త 5:48. లేవి. కాం 19:2. బాప్తీస్మమిచ్చు యోహాను చెప్పినట్లుగా మన యేసు లోక పాపమును మోసుకొనిపోయిన పరిశుద్ధ గొఱ్ఱె పిల్ల.

దురదృష్ట వశమున ఈ దినము అనేకులను వారు ఎట్లు రక్షించబడినారో అడిగినచో, ఒకవేళ వారు పది ఆజ్ఞలకు లోబడినందున రక్షించబడినారేమోనన్నచో దానికి అంగీకరించువారు అనేకమంది వుండవచ్చును. ఈవైఖరి ధర్మశాస్త్రము కాని దానిని చేయుచు, యేసును మనుష్యులకు మాదిరి కరమైన ఒక మంచి వ్యక్తిగా తగ్గించుచున్నది.

## Purpose (ఉద్దేశ్యము):

దేవుని వాక్యమును సరిగా పరిశీలించినచో ధర్మశాస్త్రం సువార్తల ఉద్దేశ్యము స్పష్టమగుచున్నది. సువార్త రక్షించబడువారికి దేవుని శక్తియై యున్నది. రోమా 1:16, యో 3:1 అనేక వాక్యభాగములు చెప్పుచున్నట్లు, రక్షణ కల్వరి కొండపై కనబడుచున్నది గాని, సీనాయి కొండపైన కాదు.

క్రింది భాగములు చెప్పుచున్నట్లుగా రక్షణ ధర్మశాస్త్రమునుండి కలిగినది కాదు. "పాపము చేయు ఆత్మ చనిపోవును." హెజ్కేలు 18:4. " ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయినయెడల, ఆజ్ఞలన్నింటి విషయంలోఅపరాధియగును." యాకోబు 2:10. "ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు. ఎందుకనగా - ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుట యందు నిలకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడి యున్నది." గల తీ 3:10

ధర్మశాస్త్రము యొక్క ముఖ్య ఉద్దేశ్యము మనము తప్పిపోయిన విధమును అద్దమువలె మనకు చూపుట. "ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియుచున్నది." రోమా 3:20. దీని భావమేమనగా మనుష్యులందరికి రక్షకుని యొక్క గొప్ప ఆవశ్యకత చూపుచున్నదని.

ధర్మశాస్త్రము మార్గదర్శిగా పనిచేయుచున్నది. లేక క్రైస్తవులందరు వారి జీవితములపట్ల దేవుని చిత్తము ఏమైయున్నదో, దేవుని వాక్యమునందు స్పష్టముగా చూపించు ఒక నియమమై యున్నది. కీర్తనలు 119 : 105, 32. అది ఒక గొలుసు వలె

పనిచేయుచున్నది. పాపములోనున్న లోకమును దాని భయముతో బలవంతపెట్టుచున్నది. కీర్త 119:120, 1 తిమో 1 : 9-10.

## Power (శక్తి):

రోమా 1:16 లోను, ఇప్పటివరకు మనము చూచిన మిగిలిన భాగములలోను సువార్తలోనున్న శక్తి ధర్మశాస్త్ర సంబంధమైన రక్షణ కాదు. పాస్టరు కుర్త్ దీనిని వివరించుటకు ఒక ఉదాహరణ చెప్పుచున్నాడు. "ఒక తండ్రి తన కుమారునితో 'రంపముతో ఈచెక్కను కోయుము. నీవుచేయనిచో రాత్రి నేను యింటికి వచ్చినపుడు నిన్ను శిక్షింతును.' అనెను. బాలుడు ప్రయత్నించెను. గాని అతడు చాలా బలహీనుడు. బలహీనమైన శరీరం కలవాడు. వాళ్ళ పెద్దన్నతో కలిసి వచ్చి, ఒక అడుగు ప్రక్కగా నిలబడి "నేను నీకొరకు చేసెదననెను." అతడు చేసెను. యిపుడు వాళ్ళ తండ్రి యింటికి వచ్చి అతనిని శిక్షించునా? లేదు. శిక్షించడు. ఆజ్ఞ నెరవేర్చబడెను. వేరొకరి ద్వారా ననుకొందాము. అట్లే మన పరలోక తండ్రి మనతో చెప్పుచున్నాడు. నీవు చేయి, చేయకపో. మనము ప్రయత్నిస్తాము. కానీ మనము బలహీనులము. బలహీనమైన నిర్మాణము గలవారము. మన పెద్ద సహోదరుడైన యేసుతో కలిసివచ్చి, ఒకడుగు ప్రక్కన నిలబడి "నీకొరకు నేను చేసెద"నని చెప్పవలెను. అతడు దానిని చేయును. ఇప్పుడు పాడవైన రోజు అయిపోయిన తర్వాత దేవుడు శిక్షించగలడా? శిక్షించడు. ఆజ్ఞ నెరవేర్చబడెను. బహుశా వేరొకరి ద్వారా. అందువలన మనకు బదులు ధర్మశాస్త్రము నెరవేర్చిన క్రీస్తు ద్వారా మనము రక్షించడినాము. ఆయన నీతి తెల్లని వస్త్రము వలె మనమీద ఉన్నది.

## Motive (మరల్చుట):

క్రైస్తవుని జీవితము మరల్చుట సువార్తలోను, సువార్త ద్వారాను సంబంధము కలిగి యున్నది. "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది. ఏలాగనగా అందరికొరకు ఒకడు మృతి పొందెను. గనుక అందరును మృతి పొందరనియు, జీవించు వారిక మీదట తమ కొరకు గాక, తమనిమిత్తము మృతి పొంది తిరిగి లేచిన వానికొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతి పొందెననియు నిశ్చయించుకొనుచున్నాము. 2 కొం 5:14 మనము బహుమానము పొందుటకు సత్క్రియ చేయనక్కరలేదు. గానీ క్రీస్తు మనకొరకు చనిపోయి మనము గూడా తానుండు స్థలములో నుండునట్లు మనకు స్థలము సిద్ధపరుచుటకు మనకంటే ముందుగా వెళ్ళెను. గనుక మనము మంచి కొరకు చూడవలెను. మనము శిక్షను గూర్చి భయపడనవసరము లేదు. ఎందుకనగా క్రీస్తు మనకొరకు శిక్షింపబడెను. "ప్రేమలో భయముండదు. అంతేకాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును. । యో 4 : 18 ।

## Results ఫలితములు:

లూ కా 2:10-20 వరకు మనము చూచినచో సువార్త వినగానే సంతోషము కలుగును. లూ కా 18 : 13 ధర్మశాస్త్రము వలన ఫలితము పాపము వలన దుఃఖము చూడగలము. ధర్మశాస్త్రము, సువార్త ఈ రెండింటిని గూర్చి మనము మాట్లాడవలెను. "దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సు కలుగజేయును." 2 కొ రి 7 : 10

లూథరన్ ఒప్పుకోలు సిద్ధాంతమునకు చెందిన వ్రాతలకు దీనికి సంబంధించిన ఒప్పందము " మేము ఉపదేశమును నమ్మి, యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన వారైనను, దేవుడు ఎవరిని నిజముగా మార్చెనో వారిని క్రీస్తు ద్వారా ధర్మశాస్త్ర సంబంధమైన శాపమునుండి విడిపించి, వ్యతిరేకముగానున్న వారిని దేవుని కుమారుని ద్వారా చక్కగా విమోచించి వారు దివారాత్రము ధర్మశాస్త్రమునను సరించునట్లు ....... వారు తిరిగి జన్మించవలసినవారైననూ, వారు ఆత్మ ద్వారా మనస్సునందు నూతన పర్చబడిన వారైనను, అట్టి తిరిగి జన్మించిన జనాంగము నూతన పర్చబడియు లోకములో అసంపూర్ణులుగా నున్నారు. నిజముగా అది దేవుని ధర్మశాస్త్రంనందు స్థిరముగా వారి మార్గమును వెలిగించుకొన్నప్పుడే మొదలగును.... విశ్వాసము, విధేయత లేకుండ, ఆత్మయందు యిష్టము కలిగియుండి, ఇప్పటివరకు అతడు తిరిగి జన్మించిన వాడైననూ, ధర్మశాస్త్ర సంబంధమైన ఏ భయము, ఏవిధమయిన రక్షణ అతనికి లేదు. "సిద్ధాంతము యొక్క ఒప్పుకోలు, ఎపిటోమి (short summary of a book) IV 2,4,7Ñ'.

మన జీవితాంతము మనము దేవుని మాటను ప్రతిరోజు చక్కగా అనుసరించవలెను. మనము తరచుగా అట్లు చేయుట ఒక కళగాని దానిలో పరిపూర్ణులము కాము. దేవుని ఆత్మ మన ఆత్మతో కలిసి పనిచేయును. గనుక దేవునికి వందనములు. సత్య సంబంధమైన ఆత్మ మనలను సర్వసత్యములోనికి నడుపును. యేసు చెప్పినవన్నియు జ్ఞాపకమునకు తెచ్చును. సమస్తము మనకు బోధించును. యింక అనేకము చేయునని యేసు చెప్పెను. ఆయన ద్వారా మనము మాట్లాడగలము. ఉపదేశించగలము. దేవుని వాక్యము మనకిచ్చి, దానిని మనము సరిగా వాడుకొనుటకు సహాయపడుచున్నందుకు సమస్త మహిమ దేవునికి చెందునుగాక.

ఆమెన్,